తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
పేజీలు : 08 | బుధవారం 03 సెప్టెంబర్ 2025

# కాలేశ్వరం విచారణతో కాంగ్రెస్‌పై నిరసన



**రాజేంద్రనగర్,సెప్టెంబర్1(జనం సాక్షి)**: కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతుందని బీఆర్ఎస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. రాజేంద్రనగర్ డైరీ ఫామ్ చౌరస్తా వద్ద రాజేంద్రనగర్ బిఆర్ఎస్ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో డైరీ ఫార్మ్ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. మణికొండ మున్సిపాలిటీలో భారాస అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆధ్వర్యంలో మణికొండ మర్రిచెట్టు వద్ద స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులపై న్యాయ సమ్మతం కాని పి.సి ఘోష్ ఇచ్చిన నివేదిక చెల్లనే చెల్లదని, అట్టి విషయమై స్పందిస్తూ, ప్రతి పక్షాన్ని నిర్వీర్యం చేయడానికి, అణచి వేయడానికి చేసే ప్రయత్నంగా సి.బి.ఐ ఎంక్వైరీ వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ యువ నాయకులు, మహిళా నాయకురాళ్ళు, కార్యకర్తలు అందరూ కలసి కట్టుగా చట్ట పరిధిలో పి.సి ఘోష్ నివేదిక చెల్లదని, నీటి వనరులను కాపాడుకుంటామని, తెలంగాణ అభివృద్ధికి తోడ్పడతాయని తదితర నినాదాలు ఇస్తూ, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలో కుతంత్రాలకు రెండోగడుతూ నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంబగళ్ళ ధన్రాజ్, జి.నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, ఏర్పుల శ్రీకాంత్, యాలాల కిరణ్, మాల్యాద్రి నాయుడు, రాజేంద్ర ప్రసాద్, భాను చందర్, ఆరిఫ్ మహమ్మద్, సుమనళిని, బాబు రావు, తదితరులు పాల్గొన్నారు.






# మహానేత డాక్టర్ వైయస్సార్‌కు ఘన నివాళులు

## 16వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన నేతలు

**తలకొండపల్లి, సెప్టెంబర్ 02 (జనంసాక్షి):** మరపురాని మహానేత అపర భగీరథుడు,సంక్షేమ ప్రదాత, అభివృద్ధి విధాత,దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా తలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో వైయస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. జనం గుండెల్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి రూపం ఇప్పటికీ సజీవంగానే ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కిసాన్ సెల్ కార్యదర్శి డి మోహన్ రెడ్డి,డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్,మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్,నాయకులు అజీజ్,ఆవాంచ నరసింహారెడ్డి,టౌన్ అధ్యక్షులు పెరుమండ్ల రమేష్,మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజేందర్ నాయక్,జనార్దన్ రెడ్డి,శేఖర్, బొల్లా యాదగిరి,యాదిరెడ్డి,పుట్ట పాండు, వి.రాజు, మహేష్, జూలపల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాలో తప్పులు ఉండొద్దు

## బిఎల్ఓలకు శిక్షణ తరగతులు

## తలకొండపల్లి తహసిల్దార్ కే.రమేష్



**తలకొండపల్లి సెప్టెంబర్ 02(జనంసాక్షి):** మండలంలోని గ్రామపంచాయతీల వారిగా తప్పులు లేని ఓటరు జాబితాను తయారు చేయాలని తహసిల్దార్ కే.రమేష్ తెలిపారు.మంగళవారం మండల రెవెన్యూ కార్యాలయంలో బిఎల్ఓ లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కే.రమేష్ మాట్లాడుతూ..ప్రతి గ్రామంలోని ఓటరు జాబితాలో చనిపోయిన వారి పేర్లను,డూప్లికేట్ ఓటర్లను,డబుల్ పేరు నమోదైన ఓటర్లను,గుర్తించి ఓటర్ జాబితా నుంచి తొలగించాలని బిఎల్ఓ లకు సూచించారు.బిఎల్ ఓ లు ఇంటింటికి వెళ్లి విచారణ చేసి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించాలన్నారు.సమర్థవంతంగా పనిచేసే తప్పులు లేని ఓటరు జాబితాను తయారుచేసి అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సంతోష్,గిర్ధవార్ శ్రావణ్ కుమార్,రెవెన్యూ సిబ్బంది రమేష్,భాస్కర్,లక్ష్మణ్,బిఎల్ వో లు తదితరులు ఉన్నారు.

# నేర నియంత్రణలో నిఘా నేత్రాలు కీలకం

## 46 సీసీ కెమెరాలను ప్రారంభించిన శంషాబాద్ అడిషనల్ డీసీపీ పూర్ణచందర్

## ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం..



**తలకొండపల్లి సెప్టెంబర్ 02(జనంసాక్షి):** నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకంగా పని చేస్తాయని,ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని,వీటి ఏర్పాటుతో నేరాలను కట్టడి చేయొచ్చని శంషాబాద్ అడిషనల్ డీసీపీ పూర్ణచందర్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో 30 సీసీ కెమెరాలు మరియు గట్టుఇప్పలపల్లి గ్రామంలో 16 సీసీ కెమెరాలు దాతల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై శంషాబాద్ అడిషనల్ డీసీపీ పూర్ణచందర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా శంషాబాద్ అడిషనల్ డీసీపీ పూర్ణచందర్ మాట్లాడుతూ..ప్రజల శాంతియుత జీవనానికి పోలీసు శాఖ చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు.భవిష్యత్తులో మరిన్ని సాంకేతిక వనరులు సమకూర్చేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని తెలిపారు.ప్రజల సురక్షిత జీవనానికి పోలీస్ శాఖ చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు.సీసీ కెమెరాలు భద్రతను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.ఈ కెమెరాలు నేరాలపై పర్యవేక్షణకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.ప్రజల భద్రతకు ఇది ఒక నూతన అడుగు లాంటిదన్నారు.ప్రస్తుతం మహిళలపై నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో సీసీ కెమెరాలు మహిళల రక్షణకు ఒక శక్తివంతమైన ఆయుధంలా పనిచేస్తాయని తెలిపారు. ట్రాఫిక్ జాం, రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ఈ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయి. కెమెరాలు ఉండటంతో నేరస్తుల్లో భయం,ప్రజల్లో భద్రత పట్ల భరోసా పెరుగుతుందని అభిప్రాయపడ్డారు.



రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఇప్పటి వరకు సీసీ కెమెరాల ఏర్పాటులో ముందుకు వచ్చిన దాతలను ప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ,ఆమనగల్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ జానకిరామ్ రెడ్డి,తలకొండపల్లి ఎస్సై లు శ్రీకాంత్,శేఖర్,మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య,మాజీ ఉపసర్పంచ్ పద్మ అనిల్, గట్టు ఇప్పలపల్లి మాజీ సర్పంచ్ జయమ్మ వెంకటయ్య,రేణు రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,శరత్ చంద్ర,అశోక్ గౌడ్,వెంకటయ్య,కానిస్టేబుల్ బి.జాషువా, నిరంజన్,పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ సేవలు చిరస్మరణీయం



**కేశంపేట్, సెప్టెంబర్ 2 (జనంసాక్షి) :** మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వై. గిరి యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రధాన కూడలిలో ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గిరి యాదవ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ఉన్న బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిన ఘనత వైయస్సార్ కు దక్కుతుందన్నారు. 108, ఆరోగ్యశ్రీ, ఉచిత కరెంటు లాంటి సంక్షేమ పథకాలు పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు బీస కరుణాకర్ రెడ్డి, యద్మ విజయ రెడ్డి, యెన్నం శ్రీకాంత్ రెడ్డి, ఏదిరే నాగేశ్వర్ , ఐలాపురం హరీశ్వర్ రెడ్డి, మంచే వెంకటయ్య , కోడిపర్తి శ్రీకాంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రాఘవేందర్, నిరంజన్, యాదగిరి, మల్లేష్ పాల్గొన్నారు.

# ప్రజా బాంధవుడు వైయస్సార్

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బీస కరుణాకర్ రెడ్డి

**కేశంపేట్, సెప్టెంబర్ 2(జనంసాక్షి) :** నిరుపేద ప్రజల సంక్షేమం కోసం కృషిచేసిన ప్రజా బాంధవుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీస కరుణాకర్ రెడ్డి కొనియాడారు. మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు జరుపుకొన్నారు. గ్రామ ప్రధాన కూడలిలో ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీ , ఇందిరమ్మ ఇండ్లు, ఫీజు రియంబర్స్ మెంట్, వడ్డీ లేని రుణాలు లాంటి ప్రజాకర్షక పథకాలను తీసుకొని వచ్చి ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిపోయిన నాయకుడు వైయస్సార్ అని అన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నడవాలని సూచించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన వైయస్ పాలనను తలపిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో



మాజీ సర్పంచ్ పోగుల భీమయ్య , మాజీ ఉపసర్పంచ్ నరసింహారెడ్డి , నాయకులు చిట్టి రెడ్డి వెంకట్ రెడ్డి , లాలమోని చంద్రయ్య, గుత్తి శేఖర్, బండెల రాజేందర్ రెడ్డి , నిరంజన్, శ్రీనివాస్ రెడ్డి, పోగుల నర్సింలు , మహలింగం, సుదర్శన చారి, పబ్బతి మల్లయ్య, నర్సింలు , బ్యాగరి మల్లయ్య, తిరుపతి రెడ్డి , వెంకట్ రెడ్డి , కాజా హలీ , అంతారం రాములు, కందన శివయ్య, యాదయ్య, ఠాగూర్ నాయక్ , రమేష్ నాయక్, నారాయణ పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



**కేశంపేట్, సెప్టెంబర్ 2 (జనంసాక్షి) :** మండల పరిధిలోని సంతాపూర్ గ్రామానికి చెందిన కంఠం కృష్ణయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయాన్ని తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి 5 వేలు, గ్రామ మాజీ సర్పంచ్ బిజారం అంజయ్య 3 వేలు, అంబేద్కర్ యువజన సంఘం తరఫున ఒక వెయ్యి రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రాజు, నాయకులు అంజయ్య గౌడ్ , యాలాల శేఖర్ పాల్గొన్నారు.

# మట్టి కట్టలను తొలగించాలి



**కేశంపేట్, సెప్టెంబర్ 2 (జనంసాక్షి) :** వైకుంఠధామం లోకి వచ్చే వరద నీరు బయటికి ప్రవహించకుండా అడ్డుగా ఉన్న మట్టి కట్టలను తొలగించాలని వేముల నర్వ గ్రామస్తులు తాహసిల్దార్ అజాం అలీ , ఇంచార్జ్ ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డిని కోరారు. వర్షాకాలం సమయంలో వైకుంఠదామంలో పెద్ద ఎత్తున నీరు వచ్చి చేరుతుందని, వరద నీరు బయటికి వెళ్లకుండా వైకుంఠధామం పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిలో కొందరు రియల్ వ్యాపారులు మట్టి కట్టలను ఏర్పాటు చేశారని తెలిపారు. మట్టిని పోయడం తో వైకుంఠధామం పూర్తిగా నీటితో నిండిపోయి గ్రామంలో ఎవరైనా మరణిస్తే దహన సంస్కారాలు చేసుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతాయని అన్నారు . మట్టి కట్టలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. వినతి పత్రాన్ని అందించిన వారిలో కటికే మల్లేష్, చిర్ర శ్రీను , దాసు నాయక్, రాఘవేందర్, శ్రీకాంత్, శ్రీశైలం, చెర్రీ ఎల్లయ్య , కుమార్, ఉప్పరి శ్రీను ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ డైవర్షన్ డ్రామాలు ఆపండి

- బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆరోపణ
- మోమిన్ పేటలో నల్లబ్యాడ్జీలుదరించి నిరసన



**మోమిన్ పేట సెప్టెంబర్ 02 (జనంసాక్షి):** కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన రిపోర్టును సిబిఐకి అప్ప గించడాన్ని,నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దబ్బాని వెంకట్ ఆధ్వర్యంలో మంగళవారం మోమిన్ పేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు మాజీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, హరి శంకర్, శ్రీరాములు, అంజయ్య, సాయన్న, మల్లయ్య, కాశీరాం, అనంతయ్య, ఎంపీటీసీలు కుశాల్ కుమార్, శివ, మండల యూత్ అధ్యక్షులు తిరుపతిరెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు మైబూబ్ అలీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు కృష్ణ, సీనియర్ నాయకులు ఖాలేద్, మర్పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మైపాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రాజు, ఎల్లారెడ్డి, రాంరెడ్డి, ప్రతాప్ రెడ్డి, మల్లారెడ్డి, మహేందర్, రాజు, సందీప్, పార్టీ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ సేవలు మరువలేనివి

- మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు యాదవ్



**శామీర్ పేట్ (జనంసాక్షి):** వై ఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి పురస్కరించుకొని మంగళ వారంరోజు మూడుచింతలపల్లి మున్సి పాలిటీ పరిధిలో వై ఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోమ్మలపల్లి నర్సింహులు యాదవ్ అధ్వర్యం లో వై ఎస్ రాజ శేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చైర్మన్ బోమ్మల పల్లి నర్సింహులు యాదవ్ మాట్లాడుతూ.. రాజీవ్ ఆరోగ్య శ్రీ,ఫీజు రీఎంబర్స్మెంట్, రైతులకు ఉచిత విద్యుత్,రైతు రుణా మాఫీ,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలతో ప్రజల హృదయాలను గెలిచిన మహానేత వైస్సార్ అని కొనియాడారు.సమకాలీన రాజకీయాల్లో వైఎస్ఆర్ లేని లోటు తీరనిదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సీనియర్ నాయకులు తూము వేణుగోపాల్ రావు, గుర్రం బస్వరెడ్డి , కిసరి నర్సింహులు, బండి జగన్నాథం, జెర్రి పోతుల నర్సింహులు, మల్లేష్ యాదవ్, కోమ్రయ యాదవ్ ,బండి రవి,కీసరి భాను చందర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ గ్రంథాలయోద్యమకారులు అనుముల శ్రీనివాస్‌కు ఘన సన్మానం



**హయత్ నగర్, సెప్టెంబర్ 02 (జనంసాక్షి):** శ్రీ కృష్ణ దేవరాయ తెలుగుభాషా నిలయం 125వ స్థాపన దినోత్సవ సందర్భంగా హైదరాబాద్ లోని కార్యాలయంలో "పౌర గ్రంథాలయాలు - నాడు నేడు " అనే అంశం పై రాష్ట్ర స్థాయి గ్రంథాలయ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో గ్రంథాలయ యోద్యమకారులు అనుముల శ్రీనివాస్ పాల్గొని ప్రస్తుత తరుణంలో ఊరూరా గ్రంథాలయాల స్థాపన, దాని ఆవశ్యకత పై వారు ప్రసంగించారు. రెండు దశాబ్దాలుగా ఊరూరా గ్రంథాలయాల స్థాపనకు విశేషమైన కృషి చేస్తున్న అనుముల శ్రీనివాస్ ను ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ సుదర్శన్ రావు, భాషా నిలయం సంయుక్త కార్యదర్శి నరసింహ మూర్తి శాలువా ప్రశంసా పత్రం తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాషా నిలయం కార్యదర్శి టి ఉదయవర్లు, ప్రొఫెసర్ ఎన్ లక్ష్మణ రావ్, డాక్టర్ విశ్వమోహన్, డాక్టర్ వివేక్ వర్ధన్, డాక్టర్ చక్రవర్తి, టివి ప్రఫుల్ల చంద్ర, సామాజిక సేవకులు శివశెట్టి శివప్రసాద్, డాక్టర్ చేగొని రవికుమార్ గౌడ్, పాల్గొన్నారు.

# సీలింగ్ రైతుల పోరాటానికి సిపిఎం అండ



**అబ్దుల్లాపూర్మెట్, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలంలోని అనాజ్‌పూర్ గ్రామంలో రైతులు చేపట్టిన సీలింగ్ పోరాట దీక్షకు సిపిఎం రాష్ట్ర నాయకులు పి.జంగారెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు చేస్తున్న పోరాటం పూర్తిగా న్యాయమైనదేనని పేర్కొన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించడానికి అధికారులు సానుకూలంగా స్పందించాలని కోరారు.రైతుల నోట్లో మట్టి కొట్టే విధంగా వ్యవహరించవద్దని హెచ్చరించిన జంగారెడ్డి, రైతుల కన్నీళ్లు తెప్పించిన ప్రభుత్వాలు ఎక్కువ కాలం అధికారంలో నిలవలేదని అన్నారు. సీలింగ్ పట్టాలు రైతులకు ఊరికే రాలేదని, ఆ పట్టాల వెనుక ఎన్నో ఉద్యమాల చరిత్ర ఉందని గుర్తుచేశారు. సెత్వారులో రైతుల పేర్లు ఆన్‌లైన్‌లో నమోదు చేయకపోవడం అన్యాయం అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వం స్పందించే వరకు రైతుల పోరాటానికి ఎర్రజెండా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ముత్యాలు, జంగయ్య, బాలరాజు, మహేష్, రైతులు బిక్షపతి, రవి , రాములు, శివతో పాటు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలను వెనక్కి తీసుకోవాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకటరెడ్డి.
- మొయినాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ ర్యాలీ రాస్తారోకో



**మొయినాబాద్ సెప్టెంబర్ 02 (జనంసాక్షి) :** కాళేశ్వరం ప్రాజెక్టు పైన మాజీ సీఎం కేసీఆర్ పై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా మొయినాబాద్ మండలంలో ధర్నా నిర్వహిస్తున్నామని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకటరెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కేసీఆర్ పై చేస్తున్న కుట్రలకు నిరసనగా బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి రాస్తారోకో నిర్వహించి వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ హామీలు అమలు చేయడంలో చేతకాక బురదజల్లే విధానాలు చేపడుతుందన్నారు. అబద్దాలకు కేరాఫ్ అడ్రస్ ముఖ్యమంత్రి అని అన్నారు. కాంగ్రెస్ చేస్తున్న కుట్రలకు నిరసనగా ఎన్ని ఉద్యమాలైన చేస్తామని పేర్కొన్నారు. ఇలాంటి అబద్ధపు కుట్రలు మానుకొని తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు.తప్పుడు సమాచారంతో కేసులు పెట్టడం సరైనది కాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దారెడ్డి వెంకట్ రెడ్డి,నరోత్తం రెడ్డి, ముదిగొండ రవియాదవ్, రాహుప్, షాబాద్ శ్యామ్ రావు, రావు గుంటం సాయిపాల్ రెడ్డి గణేష్ రెడ్డి కుమ్మరి శ్రీనివాస్, కొత్తపల్లి తిరుపతిరెడ్డి, జగన్మోహన్ రెడ్డి,సామ ప్రభాకర్ రెడ్డి,చిన్న,మోర శ్రీనివాస్, సంగం రాజు గౌడ్, పరమేష్, యువజన విభాగం నాయకుడు అరవింద్ రజాక, ప్రకాష్, నవీన్, అంజయ్య గౌడ్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదలకు వరం



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 3 (జనంసాక్షి):** సీఎం సహాయనిది పేదలకు ఒక వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు ఎలిమినేడు గ్రామానికి చెందిన జుట్టు రాములు 40,000, ఈక్కే నాగరాజు 24,000, సల్తానీ భాష 20,000, బుట్టి యాదమ్మ 30,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల నిరంజన్ రెడ్డి, పట్నం బీరప్ప, జంగయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల యాదగిరి, ఆర్క సురేష్, రాయబండి శ్రీను, ఆర్క బలరాం,గజ్జల శివశంకర్, కొత్త హనుమంతు, ఆర్క మహేష్, కోట్టంల శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యవసాయ అధికారి వల్లే

# యూరియా రైతుకు అందడం లేదు

- జనసేన మండల అధ్యక్షుడు బుమ్మగల రామకృష్ణ



**జిల్లేడు చౌదరి గూడ సెప్టెంబర్ 3 (జనంసాక్షి):** జిల్లేడు చౌదరి గూడ రైతు వేదిక దగ్గర యూరియా టోకెన్ల కోసం రైతులు బారులు తీరారు వ్యవసాయ అధికారి రాజేందర్ రెడ్డి వల్ల రైతుకు తిప్పలు ఎదురయిందని జనసేన అధ్యక్షుడు పేర్కొన్నాడు. రైతు గొడ్డు గోదా విడిచిపెట్టి యూరియా కోసం బారులు కట్టారు పశువులకు కట్టేసి యూరియా కోసం రైతు పడిగాపులు కాస్తున్నాడు ఆకలి అన్నక ధూపన్నక ఆ పశువులు తలాడుతున్నాయి. రైతు పాలు పితికి అమ్ముకుంటేనే జీవనం గడుస్తుంది ఆ రైతు ఆవులకు నీళ్లు పెట్టక గడ్డి వేయకుండా యూరియా దగ్గరనే పడిగాపులు కాస్తుండు సాయంత్రం కోటం కాడికి పోయి చూడగా ఆకలితో దూపతో సొమ్మసిల్లుతున్నాయి ఇలాంటి దారుణమైన పరిస్థితులు వ్యవసాయ అధికారుల వల్ల రైతుకు ఎదురవుతున్నాయని జనసేన మండల అధ్యక్షుడు పేర్కొన్నాడు. అదేవిధంగా ఈ వ్యవసాయ అధికారి వల్ల ఆగ్రో షాప్ యజమానులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారాణి చెప్పుకొచ్చారు. టోకెన్ల కోసం వ్యవసాయ అధికారి దగ్గరికి పోవాల్సిందే ఈ టోకెన్ల వల్ల స్వయంగా రైతుకు యూరియా అమ్మ లేకపోతున్నాం చాలా లాస్ అవుతున్నామని షాప్ యజమానులు పేర్కొంటున్నారని చెప్పారు.

## ఘనంగా నంది కంటి శ్రీధర్ పుట్టిన రోజు వేడుకలు



**మల్కాజిగిరి, సెప్టెంబర్ 2(జనంసాక్షి):** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎంబిసి కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ పుట్టినరోజు సందర్భంగా సఫిల్ గూడ, ఈస్ట్ ఆనంద బాగ్ చౌరస్తాలో సీనియర్ నాయకుడు వసగోని శ్రీనివాస్ గౌడ్ అధ్వర్యంలో ఘనంగా ఘనంగా జరిగాయి.కేక్ కట్ చేసి మల్కాజిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ లోని ఐసిఐసిఐ బ్యాంక్ వద్ద కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు ,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తోలారం వెల్నెస్ లిమిటెడ్‌తో సాంప్రే న్యూట్రిషన్స్ లిమిటెడ్ ఒప్పందం

**ఖైరతాబాద్, సెప్టెంబర్ 02 (జనంసాక్షి) :** ప్రముఖ మిఠాయి తయారీదారు అయిన సాంప్రే న్యూట్రిష న్స్ లిమిటెడ్ నైజీరియాలోని టోలారామ్ వెల్నెస్ లిమిటెడ్‌తో గత నెల ఆగస్టు 16 తయారీ ఒప్పం దాన్ని కుదుర్చుకున్నట్లు సాంప్రే న్యూట్రిషన్స్ లిమి టెడ్ ప్రతినిధులు మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. న్యూట్రా స్యూటికల్, ఆహార కార్యకలా పాలను పెంచడానికి, సంస్థ కార్యకలాపాలను విస్తరించడానికి మూడు సంవత్సరాల ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. ఒప్ప ందం ప్రకారం, సాంప్రే న్యూట్రిషన్స్ అంగీకరించిన స్పెసిఫి కేషన్ లు, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా టోలారామ్ వెల్నెస్ కు న్యూట్రాస్యూ టికల్, తయారు చేసి సరఫరా చేస్తుందన్నారు.

## పేదవాడి గుండెల్లో చెరగని ముద్ర వైయస్సార్

- గ్రంధాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి..



**షాబాద్, సెప్టెంబర్ 02 (జనంసాక్షి):** పేదవాడికి వైద్యం భారం కాకూడదు అనే ఆలోచనతో ఆరోగ్యశ్రీ తో ప్రతి పేదవాడి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడు వైయస్సార్ అని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ తో కలిసి వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... పాదయాత్రలో ప్రతి పేదవాడి కష్టాన్ని కల్లారా చూసిన నాయకుడు అని ఆరోగ్యశ్రీ,108 లాంటి పథకాలతో పేదవాడికి ఆసరాగా నిలిచిన నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ డైరెక్టర్ సంజీవరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు, మాజీ సర్పంచులు, పార్టీ నాయకులు దండు రాహుల్ గుప్తా, గంధం గౌరీశ్వర్ ముదిరాజ్, ప్రభాకర్ రెడ్డి, కిషోర్, మాధవరెడ్డి, యాదయ్య, రాఘవేందర్, శ్రీనివాస్ రెడ్డి, సూర్య, శేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 2 (జనంసాక్షి) :** దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గాజుల రామారం మహాదేవపురం కాలనీలో ఏర్పాటుచేసిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం అహర్నిషులకు కృషి చేసిన మహోన్నత నేత దివంగత రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదల పక్షపాతిగా నిలిచాడు అన్నారు. 108, ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, లాంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజల మనసులో చెరగని వేశాడని కొనియాడారు. పాల్గొన్నారు.

## వైయస్ ఆర్ కు ఘన నివాళులు



**మల్కాజిగిరి,సెప్టెంబర్2(జనంసాక్షి):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నేరెడ్ మెట్ చౌరస్తా రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ ఎస్ ఆర్ ప్రసాద్, ఇందిరా చంద్ర శేకర్,చంద్రశేఖర్,పీసీసీ డెలిగేట్ చంద్రశేఖర్, కుట్టి శ్రీను, జీవనరెడ్డి, మహిళా అధ్యక్షురాలు ప్రభ, సంతోష్, నర్సింగరావు చెన్నారెడ్డి,అధ్యక్షులు,రాజలింగం వర్కింగ్ ప్రసిడెంట్ యాది, వైస్ ప్రసిడెంట్ స్ ప్రేంకుమార్, మోహన్, మహేష్, జెనరల్ సెక్రటరీ ప్రవీణ్ జాన్సన్, రాజు, పాషా, శంకర్ రాజేష్, దేవేందర్, రాజేష్, అజయ్, కృష్ణ, డానీయల్,చార్లీ, సప్తగిరి కాలనీ కృష్ణ,మనోజ్, మహిళా నాయకురాలు సుధానాయుడు, సుధా, కోటేశ్వరి, కవిత తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూర్ గ్రామ పంచాయతీలో రేషన్ కార్డుల పంపిణీ

- కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కొత్తపేట ఆనంద్



**దోమ సెప్టెంబర్ 02 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు కొత్తపేట ఆనంద్, సెక్రెటరీ రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ యువ నాయకులు రాఘవేందర్,5 న్యూస్ రిపోర్టర్ సురేష్, రెవెన్యూ అధికారు,లుమొగులయ్య, నాగేష్, నర్సిములు, అంజిలయ్య, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాస్తారోకో..ధర్నా చేపట్టిన టిఆర్ఎస్ శ్రేణులు...



**శంకర్ పల్లి సెప్టెంబర్ 02(జనంసాక్షి):** కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు తిప్పి కొట్టాలని శంకర్ పల్లి మాజీ ఎంపీపీ డి.గోవర్ధన్ రెడ్డి, సొసైటీ చైర్మన్ బద్ధం శశిధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జి.గోవర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మారేపల్లి పాపా రావు లు పిలుపునిచ్చారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని ప్రధాన చౌరస్తాలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున రాస్తారోకో ధర్నా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. పెద్ద ఎత్తున టిఆర్ఎస్ పార్టీ నాయకులు రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై విచారణ అంటేనే తెలంగాణ రైతాంగాన్ని అవమానించినట్లేనని విమర్శించారు. ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక అంతా తప్పులు తడకగా ఉన్నదని, కెసిఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఓర్వలేక కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నాయని మండిపడ్డారు. తెలంగాణ ప్రాజెక్టుల నీటిని ఆంధ్రప్రదేశ్కు తరలించడానికి చంద్రబాబు శిష్యుడు రేవంత్ రెడ్డి కేంద్రంలోని నరేంద్ర మోడీ దగా చేస్తున్నారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణను సిబిఐకి అప్పగించే కుట్రను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కెసిఆర్ ను బద్నానం చేస్తున్నారని రోజుకో మాటతో కమిషన్ల పేరిట రాజకీయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు గర్వకారణమని గోదావరి జలాలను ఎత్తిపోసి లక్షల ఎకరాలకు సాగునీరు అందించిన చరిత్ర కేసీఆర్ గారిదని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం టిఆర్ఎస్ పార్టీ పై ఎన్ని కుట్రలు చేసినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు దోస వాడు నరసింహారెడ్డి, మహేందర్ రెడ్డి, పట్లోళ్ల శేఖర్ రెడ్డి, పాల్గొన్నారు.

## ఓటర్ లిస్ట్ ప్రచురణ



**కేశంపేట్, సెప్టెంబర్ 2 (జనంసాక్షి) :** మండలంలోని గ్రామపంచాయ తీలలో వార్డుల వారీగా తుది ఓటర్ లిస్ట్ జాబితా, ఎన్నికల కేంద్రాలను తయారుచేసి రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆయా గ్రామపం చాయతీలతో పాటు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రచురణ చేసినట్టు ఇన్చార్జ్ ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. మండలంలో మొ త్తం 18,316 పురుష ఓటర్లు, 18631 స్త్రీ ఓటర్లు ఉన్నారని తెలిపారు. 260 వార్డులకు గాను 260 పోలింగ్ స్టేషన్లను ప్రచురణ చేయడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో కిష్టయ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కొట్లాడి గెలిచిన నాయకుడు కేసీఆర్

- కేసులతో బిఆర్ఎస్ ను భయపెట్టలేరు
- తెలంగాణ ప్రజలు కేసీఆర్ ను మరువరు
- షాబాద్ మాజీ జెడ్పిటిసి సభ్యులు పట్నం అవినాష్ రెడ్డి



**షాబాద్, సెప్టెంబర్ 02(జనంసాక్షి):** చావు నోట్లో తలపెట్టి కొట్లాడి తెలం గాణను సాధించిన నాయకుడు కేసీఆర్ అని, కాళేశ్వరంపై సిబిఐ విచారణకు సిఫార్సు చేసి కేసులతో బిఆర్ఎస్ పార్టీని ఇబ్బందులు పెడితే సహించేది లేదు అని షాబాద్ మాజీ జెడ్పిటిసి సభ్యులు పట్నం అవినాష్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం షాబాద్ చౌరస్తా షాద్నగర్ – కంది జాతీయ రహదారి పై బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ తో ర్యాలీ నిర్వహించి అనంతరం రాస్తారో కో, ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో అవినాష్ రెడ్డి మాట్లాడు తూ... గత పది ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో కెసిఆర్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం తో తెలంగాణను సస్యశ్యామలం చేసిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా, కేసుల పేరుతో బిఆర్ఎస్ పార్టీని ఇబ్బందుల పాలు చేయాలని చూస్తుందని, ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజు దగ్గరలోనే ఉందని తెలిపారు. యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వానికి కనిపించడం లేదని ప్రశ్నించారు. ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ తరపున నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గూడూరు నర్సింగ్ రావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, మాజీ సర్పంచులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డు లబ్ధిదారులకు బియ్యం పంపిణీ



**మర్పల్లి సెప్టెంబర్ 02 (జనంసాక్షి):** గత పదేళ్లలో ఒక్క రేషన్ కార్డ్ కూడా ఇవ్వని గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేకపోయిందని కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందిస్తామని మాట ఇచ్చి నేడు ఆ మాట నిలబెట్టుకుందని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఎం. ఈశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గుండ్ల మర్పల్లిలో నూతనంగా మంజూరైన రేషన్ కార్డు లబ్ధిదారులకు స్థానిక నేతలతో కలిసి సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వివాహం జరిగి పిల్లలు పుట్టిన వారికి ప్రత్యేక రేషన్ కార్డు ఇవ్వకపోవడంతో ప్రభుత్వ పథకాలకు అనర్హులుగా ఎంతోమంది బీదవాళ్లు ఉండేవారని సంక్షేమ పథకాలు పొందడంలో వాళ్లకు రేషన్ కార్డు లేక అనేక ఇబ్బందులు తలెత్తేయని. ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని అధికారం చేపట్టిన వెంటనే రేషన్ కార్డు పథకం మొదలుపెట్టి నేడు రేషన్ కార్డులు మంజూరు చేసి ప్రతి ఒక్క కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ చేస్తుందని తెలిపారు. రేషన్ బియ్యం తీసుకుంటున్న లబ్ధిదారులు మోకాల్లో చిరునవ్వులు చెదుముతున్నాయని తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ యొక్క ప్రత్యేక చొరవతో మరిన్ని రేషన్ కార్డులు త్వరలోనే గ్రామానికి వస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రేషన్ కార్డు జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని రేషన్ కార్డు రాణి వారు మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీలర్ మనయ్య, బీరయ్య, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

## కాలనీల్లో వాటర్ సమస్యల పరిష్కారానికి కృషి

– జలమండలి ఏఈతో కలిసి సర్వే చేసిన ముప్పు శ్రీనివాస్ రెడ్డి



**కాప్రా సెప్టెంబర్ 2 (జనంసాక్షి) :** నాగారం మున్సిపల్ పరిధిలోని వి.ఎస్.టి, సాయిబాబా కాలనీ ల్లో నీటి సమస్యలను పరిష్కరించేందుకు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి కృషి చేస్తున్నారు. మంగళవారం ఆయన జలమండలి అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) సాయికిరణ్ గౌడ్‌తో కలిసి కాలనీల్లో పర్యటించి, వాటర్ పైపులైన్, కనెక్షన్ల స్థితిగతులను సమీక్షించారు.పర్యటన సందర్భంగా కాలనీల్లో తాగునీటి కనెక్షన్ల సమస్యలను ఏఈ సాయికిరణ్ గౌడ్ ప్రత్యక్షంగా విని, తగిన చర్యలు తీసుకోవాలని హామీ ఇచ్చారు. పైపులైన్ విస్తరణ, కొత్త కనెక్షన్ల ఏర్పాటు, పాత పైపు లైన్ల మరమ్మత్తులపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి త్వరితగతిన సమస్యలను పరిష్కరించనున్నట్టు తెలిపారు.కాలనీ వాసులు నీటి సరఫరా లోపం, కనెక్షన్ల లోటు వంటి సమస్యలను ప్రస్తావించగా, అధికారుల సమన్వయంతో అన్ని సమస్యలను పరిష్కరిస్తామని ముప్పు శ్రీనివాస్ రెడ్డి భరోసా ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం తమ ప్రధాన బాధ్యతగా పేర్కొన్నారు.ఈ సర్వేలో రాజ్ సుఖ్ నగర్ కాలనీ అధ్యక్షుడు దాస్, వి.ఎస్.టి కాలనీ అధ్యక్షుడు మనోహర్, నాగారం 16వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వేణుగోపాలరావు,స్థానిక నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## బొంరాస్ పేట మండలానికి నేడు మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి రాక

- చౌదర్పల్లిలో మాడల్ అంగన్వాడి భవనం ప్రారంభోత్సవం



**బొంరాస్ పేట,సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** మండలానికి సెప్టెంబర్ 3న బుధవారం కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,కొడంగల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి రానున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింలు గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.చౌదర్పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన మోడల్ అంగన్వాడీ భవన ప్రారంభోత్సవంతో పాటు అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

## విశ్రాంత ఉపాధ్యాయుని మృతి విషాదకరం

మాజీ ఎమ్మెల్యే "కొప్పుల మహేష్ రెడ్డి"



**దోమ సెప్టెంబర్ 02 (జనంసాక్షి):** దోమ మండల కేంద్రానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు చుక్కన్న బుచ్చిరెడ్డి (82) మృతి విషాద కరమనీ పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం తన మామిడి తోటలో కాలు జారీ కింద పడి ఆకస్మికంగా మృతి చెందిన విషయాన్నీ తెలుసుకున్న మహేష్ రెడ్డి మంగళవారం ఉదయం దోమ గ్రామానికి వచ్చి భౌతిక కాయానికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సం ఘటన విషయం మృతుని కుమారులు చుక్కన్న శివ భాస్కర్ రెడ్డి,విజయభాస్కర్ రెడ్డి లను అడిగి తెలుసుకు న్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు కె.రాజిరెడ్డి, బీ.లక్ష్మయ్య,దొడ్ల రామచంద్ర రెడ్డి పాల్గొన్నారు.

## కాళేశ్వరం కుట్రలపై బీఆర్ఎస్ ఆందోళన

### జవహర్‌నగర్ అంబేద్కర్ చౌరస్తాలో నిరసనలు



**జవహర్ నగర్, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా ప్రధాన రహదారి లో సోమవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతంగా జరిగాయి. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం పన్నుతున్న కుట్రలకు నిరసనగా బీఆర్ఎస్ నాయకులు,మాజీ మేయర్ మేకల కావ్య, ఆలూరి రాజశేఖర్, కొండల్ ముదిరాజ్, పిన్నోజు సుధాకర్, బండకింది ప్రసాద్ గౌడ్, ఆర్ మహేష్,మేకల భార్గవ్, పతంగి సిద్దులు, గున్న సంధ్య, పర్శరామ్, వెంకట్ నర్సయ్య,కార్యకర్తలు రోడ్డుపైకి దిగి బైటించి నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీబీఐ విచారణ వెనుక కాంగ్రెస్-బీజేపీ పార్టీల కలసికట్టైన రాజకీయ ప్రయోజనాలు ఉన్నాయని ఆరోపించారు. “కాంగ్రెస్ పార్టీకి తోడుగా బీజేపీ కుట్రలు చేస్తోంది. ప్రజల మద్దతుతో నిర్మించిన ప్రాజెక్టును లక్ష్యంగా చేసుకోవడం అంటే రైతుల ప్రయోజనాలను నాశనం చేయడమే” అని విమర్శించారు. బీఆర్ఎస్ శ్రేణులు హెచ్చరిస్తూ, “రైతుల కోసం కృషి చేసిన కేసీఆర్‌పై తప్పుడు ఆరోపణలు మోపి విచారణలకు దిగితే, రానున్న రోజుల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అన్నారు.

## కాంగ్రెస్ నిరాధార ఆరోపణలకు వ్యతిరేకంగా ర్యాలీ



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 2 ( జనం సాక్షి )** : కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై నిరాధార ఆరోపణలు చేస్తూ విచారణ పేరుతో సీబీఐకి అప్పగించి కొత్త కుట్రలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆరోపించారు. రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి నేతృత్వంలో మంగళవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించిన అనంతరం చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో, ధర్నా చేసి, కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా మాజీ చైర్మన్ వంగేటి లక్ష్మారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దివంగత నేత డా.వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివి

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల, సెప్టెంబర్ 02 (జనంసాక్షి)** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పేర్కొన్నారు. దివంగత వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా మంగళవారం చేవెళ్లలోని షాబాద్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వైఎస్సార్ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని తెలిపారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు బాటలు వేసిన ఆయన పేదల మనసులో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఇలాంటి పథకాలు తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ రావాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ముడిమ్యాల్ పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, గొనే ప్రతాప్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు బండారి ఆగి రెడ్డి, పడాల రాములు, వైస్ చైర్మన్ ఎర్ర మల్లేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు, సీనియర్ నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, లక్ష్మారెడ్డి, చేవెళ్ల పీఏసీఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూధన్ రెడ్డి. మాజీ సర్పంచులు కాసులు రమేష్‌గౌడ్, దావల్గూరి గోపాల్ రెడ్డి, పడాల ప్రభాకర్ పాల్గొన్నారు.

## శాంతియుతంగా మిలాద్ ఉన్ నబి పండుగ జరుపుకోవాలి



**తూప్రాన్ సెప్టెంబర్ 1( జనం సాక్షి)** : మిలాద్ ఉన్ నబి పండుగను ముస్లింలు ఎలాంటి వివాదాలు తావు లేకుండా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ముస్లిం మతపెద్దలతో చర్చించినట్లు తూప్రాన్ సిఐ రంగకృష్ణ తెలిపారు. ముస్లిం సమాజ పెద్దలతో సమావేశం నిర్వహించి రాబోయే మిలాద్-ఉన్-నబీ వేడుకల గురించి చర్చించామన్నారు. గణేష్ విగ్రహాల నిమజ్జనం అదే సమయంలో జరుగనున్న కారణంగా, ఇరు వర్గాల ప్రజలు వేడుకలు శాంతియుతంగా సమన్వయంతో జరుపు కోవడానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించినట్లు ఆయన చెప్పారు. ముస్లిం పెద్దలకు సెప్టెంబర్ 14న మిలాద్-ఉన్-నబీ జరుపుకోవాలని వినయపూర్వకంగా తెలియజేశా మన్నారు. వారు కూడా ఈ ప్రతిపాదనను అంగీకరించి సహకరించడానికి హామీ ఇచ్చారు. రెండు సమాజాల కార్యక్రమాలు సమన్వయంతో, ఎటువంటి ఇబ్బందులు లేకుండా, సౌహార్ద వాతావరణంలో జరిగే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని ముస్లిం పెద్దలకు తెలియజేశామని చెప్పారు .

## ఎంపీ నిధులచే సోలార్ లైట్ అందజేత



**చిన్న శంకరంపేట సెప్టెంబర్ 01( జనం సాక్షి)** మండలంలోని శాలిపేట గ్రామంలో మెదక్ ఎంపీ నిధులచే బిశాంక్షన్ చేయబడ్డ సోలార్ హైమాస్ లైట్ జండా శాలిపేట వద్ద అమరచ్చడంజరిగింది ఇట్టి లైట్లు ఇచ్చిన మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు చిత్ర పటానికి గ్రామ ప్రజల చేత పాలాభిషేకం చేసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు పోగుల రాజు జిల్లా నాయకులు సురేష్ గౌడ్ మల్లారెడ్డి మూర్తి శంకర్ సీనియర్ నాయకులు మూర్తి పెద్దలు మండల ప్రధాన కార్యదర్శి రొండ్ల నరేందర్ రెడ్డి, భూత్ అధ్యక్షులు నర్రా ఎల్లం నేరెళ్ల మహేష్ నర్ర గణేష్ కార్యకర్తలు మాల గణేష్ జిన్న మహేష్ మాలె శ్రీశైలం నర్ర సిద్ద రాములు మాలె కిష్టయ్య నర్రా బాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నారింజ ప్రాజెక్టును పరిశీలించిన జిల్లా ఇరిగేషన్ ఎస్ఈ పోచ మల్లు

**సంగారెడ్డి, న్యాల్‌కల్ సెప్టెంబర్ 01, (జనం సాక్షి)** : జహీరాబాద్ దాదాపు ఒక టీఎంసీ నీటి సామర్థ్యం గల నారింజ ప్రాజెక్టును సంగారెడ్డి జిల్లా ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎస్ ఈ) పోచ మల్లు పరిశీలించారు. సోమవారం నియోజకవర్గంలోని ఇరిగేషన్ అధికారుల బృందంతో కలిసి పరిశీలించారు.

## నష్టపోయిన పంటల పరిశీలించిన సంగమేశ్వర్ పాటిల్



**నాగలిగిద్ద సెప్టెంబర్ 01 (జనం సాక్షి) :** భారీ వర్షాల కారణంగా పంట నష్ట పోయిన రైతులకు సోమవారం మనూరు మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంగమేశ్వర్ పాటిల్, మనూర్ మండల్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రెడ్డి రైతులతో కలిసి నీట మునిగి నష్టపోయిన పంటలను పరిశీలించారు.తోరణాల్ గ్రామంలో వర్షాల వల్ల మంజీరా నది ప్రవాహం పెరిగి 100 ఎకరాల వరకు పంట నీట మునిగి నష్టం వాటిల్లిందన్నారు. అనంతరం మాట్లాడుతూ.. కొద్దిరోజుల క్రితం కురిసిన భారీ వర్షాల కారణంగా అనేక చోట్ల చిన్న కుంటలు,చెరువు కట్టలు తెగి చాలాచోట్ల పంట నష్టం,ఆస్తి నష్టం జరిగిందన్నారు.ఎంపీ,ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వపరంగా రైతులకు న్యాయం జరిగేల చూడాలని కోరారు. వారితోపాటు గ్రామ నాయకులు ఖలీద్, హనుమంత్ రెడ్డి,సంజీవ్ కుమార్,రాహుల్ పాటిల్,జగన్నాథ్,రామారావు,ఇమామ్ తదితరులు ఉన్నారు.

## ‘పేట’ కలెక్టరేట్ ప్రజావాణికి 45 ఫిర్యాదులు



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి) :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యా దులకు ప్రాధాన్యత నిస్తూ త్వరితగతిన పరిష్కరించాల ని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయ క్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ మంది రంలో ,జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 45 దరఖా స్తులు ఫిర్యాదులు అందా యి.జిల్లాలోని వివిధ ప్రాంతా ల నుండి వచ్చిన ఫిర్యాదుదా రులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎస్ శ్రీను ట్రైని కలెక్టర్ ప్రణ య్ కుమార్ ను విన్నవిస్తూ అర్జీలుసమర్పించారు.అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ ఫీల్డ్ విజిట్ చేయాలని, సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యల ను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయా లని సూచించారు. ఈ కార్య క్రమంలో వివిధ శాఖల అధి కారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం కెసిఆర్‌పై కక్ష సాధింపు రాజకీయాలు

### మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ జడ్పిటిసి మధుకర్



**మర్పల్లి సెప్టెంబర్ 02 (జనంసాక్షి)** మాజీ సీఎం కేసీఆర్ పై రాజకీయ కక్ష సాధింపు లో భాగంగానే కేసు నమోదు చేశారని మర్పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ జడ్పిటిసి మధుకర్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని న్యూ బస్టాండ్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు అని వారు ఆరోపించారు. సిబిఐ పేరిట కాళేశ్వరం ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని అన్నారు. తన గురువు చంద్రబాబు నాయుడు మెప్పుకోసం కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిగా మూసివేసి మన గోదావరి జలాలను ఆంధ్ర ప్రాంతానికి తరలించే కుట్ర సీఎం చేస్తున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును బీడు భూమిలో నీళ్లు పారేలా చేసిన అపర భగీరథుడు కేసీఆర్ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని కుట్రపూరితంగా కేసీఆర్ మీద తప్పుడు ఆరోపణలు చేస్తోందని బిఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన కాళేశ్వరం ప్రాజెక్టుపై లేనిపోని అభాండాలు సృష్టించి, కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు. కాళేశ్వరం ద్వారా లక్షల ఎకరాలకు నీరందించిన ఘనత కేసీఆర్ ది అని, కాంగ్రెస్ ప్రభుత్వం వేసింది పియు ఘోష్ కమిషన్ కాదు పీసీసీ కమిషన్ అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ మీద ఎన్ని ఎంక్వైరీలు పెట్టినా చివరికి న్యాయమే గెలుస్తుంది అని, కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ లేకుండా చేసి తెలంగాణపై తిరిగి తమ ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు మోడీ చంద్రబాబు నాయుడు కలిసి కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బట్టు రమేష్, మాజీ వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ రైతుబంధు అధ్యక్షులు నాయక్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు మధుకర్, మండల పార్టీ ఉపాధ్యక్షులు బి రాజయ్య, డి అశోక్, షరీఫ్, గఫార్, యాదయ్య, రవి, షఫీ, గోపాల్ రెడ్డి, జైపాల్ రెడ్డి, శేఖర్, పాండు, పవన, మల్లేష్, మాజీ ఉపసర్పంచ్ రాజు, అంజయ్య గౌడ్, రవీందర్, వికాస్, దీపక్, రింకు, బాలేష్, శ్రీనివాస్, రమేష్, యూనిస్, ఆకాష్ సుభాష్ పాల్గొన్నారు